RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 268 | సోమవారం 28 - 04 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## ఉగ్రదాడి కారకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

# ప్రధాని మోదీ వార్నింగ్?

- పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ
- 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు
- "పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది.
- మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు.
- దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు.





ఢిల్లి: పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ మిగతా..2లో

## అమరావతికి ప్రధాని మోదీ:...

# మే 2న పనుల పునఃప్రారంభం

- మోదీ పర్యటన ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశాలు
- అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.
- మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.



అమరావతి : మే 2వ తేదీన అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో... ఏపీ సీఎం చంద్రబాబు ఈ సాయంత్రం మంత్రులు, ఉన్నతాధికారులతో ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. అమరావతి అందరి రాజధాని అని స్పష్టం చేశారు. మిగతా..2లో

## వానలే వానలు..




- తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయి.
- కొన్ని ప్రాంతాల్లో ఎండలు.. మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.
- హైదరాబాద్ వాతావరణ శాఖ పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది.

అమరావతి: ద్రోణి ప్రభావంతో ఆదివారం, సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది..

## స్వామి వారి చందనోత్సవం..

# సమీక్షించిన హోం మంత్రి

- సింహాచలంలో కొలువు తీరిన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి చందనోత్సవం మరికొద్ది రోజుల్లో నిర్వహించనున్నారు.
- ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత.. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు.
- చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.




ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు.

విశాఖపట్నం, ఏప్రిల్ 27: సింహాచలంలో కొలువు తీరిన శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి

## ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత

# దారుణ హత్య

- ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత దారుణ హత్యకు గురయ్యారు.
- కాంగ్రెస్ పార్టీ నేత లక్ష్మీనారాయణ దారుణ హత్యపై ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి స్పందించారు.
- లారీతో ఢీ కొట్టి,వేట కొడవళ్ళతో నరికి ఆయనను చంపారని

అనంతపురం, ఏప్రిల్ 27: ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఆలూరులో



కాంగ్రెస్ పార్టీ నాయకుడు లక్ష్మీనారాయణ ఆదివారం దారుణ హత్యకు గురయ్యారు. ఆయన్ని ప్రత్యర్థులు మారణాయుధాలతో దాడి చేసి హతమార్చారు. స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులు ఈ హత్యపై సమాచారం అందించారు. దీంతో పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొన్నారు. అనంతరం లక్ష్మీనారాయణ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం గుంతకల్లు మిగతా..2లో

## శ్రీవారి భక్తులకు అలర్ట్

### - వీఐపీ, సిఫార్సు లేఖలపై కీలక నిర్ణయం

వేసవి సెలవుల్లో వీఐపీ, సిఫార్సు లేఖలపై దర్శనాలు రద్దు అన్న టీటీడీ సభ్యుడు జ్యోతుల నెహ్రూ

ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో భక్తులకు అనుమతి




### యథాతథం

తిరుమల: వేసవి సెలవుల్లో తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తుల తాకిడి ఎక్కువగా ఉండనుంది. ఈ నేపథ్యంలో వీఐపీ, సిఫార్సు లేఖలపై దర్శనాలు రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుంటున్నట్లు టీటీడీ బోర్డు సభ్యుడు, కాకినాడ జిల్లా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం నాడు మీడియాతో మాట్లాడారు. మే, జూన్ రెండు నెలలపాటు హాలిడేస్ కారణంగా కుటుంబాలతో తిరుపతికి వచ్చేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందని చెప్పారు. భక్తులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే మే 1 నుంచి జూన్ 30 వరకు వీఐపీ దర్శనాలతో పాటు సిఫార్సు లేఖలపై సేవలు, బ్రేక్ దర్శనాలు, సుప్రభాతం దర్శనాలు రద్దు చేస్తున్నట్లు జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. దర్శనాలు యథాతథం : సిఫారసు లేఖలతో తిరుమల శ్రీవారి దర్శనంపై జ్యోతుల నెహ్రూ ఇవాళ వివరణ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలతో భక్తులకు అనుమతి యథాతథమని స్పష్టంచేశారు. బోర్డు సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మే, జూన్‌కు ముందుగా లేఖలు తీసుకున్న భక్తుల దర్శనాలు మిగతా..2లో

## బీఆర్ఎస్

# రజతోత్సవ సభ

- గులాబీమయం అయిన ఎల్కతుర్తి
- ఎర్రవెల్లి నుంచి హెలికాప్టర్ లో వచ్చేసిన కేసీఆర్
- గులాబీ జెండాలు రెపరెపలాడిస్తూ తమ నాయకుడికి స్వాగతం పలికారు.
- 'జై కేసీఆర్', 'జై తెలంగాణ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో ఏర్పాటు చేసిన పార్టీ మిగతా..2లో




## తెలంగాణ కొత్త

## సీఎస్‌గా కే రామకృష్ణారావు




ప్రస్తుత సీఎస్ శాంత కుమారి ఈనెల 30వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. ఆమె స్థానంలో ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్‌గా ఉన్న రామకృష్ణారావు కొత్త సీఎస్‌గా బాధ్యతలు

## మోదీ నాయకత్వంలో

# భారత్ పలుకుబడి పెరిగింది

- అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మేధావుల సదస్సు
- హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సత్యకుమార్
- తెలంగాణలో అధికారంలోకి వస్తామని, తమిళనాడులో డీఎంకేను ఓడిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్న విమర్శలు



సరి కాదని, బీజేపీ శ్రేణులు ఈ ప్రచారాన్ని తిప్పికొట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. దక్షిణ భారతానికి బీజేపీ అన్యాయం చేస్తుందని, పార్లమెంట్ సీట్లు కుదిస్తారని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాదిలో కూడా బీజేపీ విస్తరిస్తుందని మిగతా..2లో

### అమరావతికి ప్రధాని మోదీ:...

# మే 2న పనుల పునఃప్రారంభం

మొదటి పేజీ తరువాయి

అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవంలో అన్ని ప్రాంతాల ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరి రాజధానిగా అమరావతి నిర్మాణం సాగుతుందని అన్నారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధితో ముందుకెళుతున్నామని చంద్రబాబు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా, అమరావతిలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.ప్రధాని పర్యటన ఏర్పాట్లను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. మోదీ మే 2న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం చేరుకుని, హెలికాప్టర్‌లో అమరావతికి బయలుదేరతారు. సాయంత్రం 4 గంటల నుంచి జరిగే సభలో పాల్గొంటారు. ఇందుకోసం వెలగపూడి సచివాలయం వెనుక 250 ఎకరాల్లో సభాస్థలి, హెలిప్యాడ్‌లు, పార్కింగ్ సహా భారీ ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఏప్రిల్ 28 నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీలు నియమించారు. మోదీ పర్యటనలో దాదాపు లక్ష కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమరావతి పునఃప్రారంభానికి ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు.

# నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి

రజతోత్సవ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం ఆయన ప్రత్యేక హెలికాప్టర్‌లో సభా స్థలికి విచ్చేశారు. హెలికాప్టర్ ల్యాండ్ అయిన వెంటనే పార్టీ నేతలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య నేతలు కేసీఆర్‌ను వేదిక వద్దకు ఆహ్వానించారు. హెలికాప్టర్‌లో ఉండగానే కేసీఆర్ కిందకు చూస్తూ సభకు హాజరైన ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అభివాదం తెలిపారు. ఆయన్ను చూసేందుకు సభా ప్రాంగణంలో పెద్ద ఎత్తున గుమిగూడిన ప్రజలు, కార్యకర్తలు ఉత్సాహం ప్రదర్శించారు. 'జై కేసీఆర్', 'జై తెలంగాణ' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ తమ మద్దతును తెలియజేశారు. గులాబీ జెండాలు రెపరెపలాడిస్తూ తమ నాయకుడికి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సభకు ప్రజలు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది. వేదికకు కిలోమీటర్ల దూరం వరకు ప్రజలు బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాకారులు తమ ఆటపాటలతో సభకు వచ్చిన వారిలో ఉత్సాహం నింపారు. తెలంగాణ పాటలకు అనుగుణంగా పలువురు కార్యకర్తలు, ప్రజలు నృత్యాలు చేస్తూ కనిపించారు. మొత్తం మీద సభా ప్రాంగణం సందడిగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతోంది.

# వానలే వానలు..

మరికొన్నిచోట్ల ఈదురుగాలులతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ రోజు తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా.. ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలో వర్షం కురిసింది.. ఇదిలాఉంటే.. ఉత్తర తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వాడగలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా మెదక్ లో 42.9, కనిష్టంగా హనుమకొండ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీలో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడే అవకాశం ఉందని.. 30 -40 కిమీ వేగంతో ఈదురుగాలులు కూడా వీయవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.. ఇక దక్షిణ కోస్తాలో చూస్తే ఆదివారం, సోమవారం వాతావరణం పూర్తిగా పొడిగా ఉండే అవకాశం ఉంది. ఆదివారం అల్లూరి జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లో తీవ్రవడగాలులు,17 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## మోదీ నాయకత్వంలో భారత్ పలుకుబడి పెరిగింది

ఈ సదస్సులో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ కరడుగట్టిన జాతీయవాది, దేశభక్తిపరుడని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కొనియాడారు. అంబేద్కర్?ను ఆనాడు కాంగ్రెస్ నేతలు ఓడించే ప్రయత్నం చేశారని, ఎన్నో అవమానాలకు గురి చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. మోదీ నాయకత్వంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారత్ పలుకుబడి పెరిగిందని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. దక్షిణాది రాష్ట్రాలకు ఏ రకంగానూ నష్టం చేకూర్చే పని బీజేపీ చేయబోదన్నారు. అంబేద్కర్, ఆయన రచించిన రాజ్యాంగం గురించి మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తి లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాహుల్ గాంధీకి పేదల గురించి ఏమి తెలుసని, రాజ్యాంగాన్ని జేబులో పెట్టుకున్నంత మాత్రాన పేదల గుండెచప్పుడు రాహుల్?కు తెలియదని ఎద్దేవా చేశారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా మోదీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ స్మృత్యర్థం దేశంలో పంచతీర్థాలను మోదీ ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. తప్పులు చేయడం అలవాటుగా మార్చుకున్న కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## శ్రీవారి భక్తులకు అలర్ట్ - వీఐపీ, సిఫార్సు లేఖలపై కీలక నిర్ణయం

శ్రీవారిమెట్టు మార్గంలో శనివారం తెల్లవారుజామునుంచే ట్రాఫిక్ స్తంభించింది. చిన్నారులతో వచ్చిన తల్లిదండ్రులు అల్లాడిపోయారు. ఎస్ఎస్‌డీ టోకెన్ల కోసం క్యూలో ఉన్న భక్తులు ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. నెలల చిన్నారులతో క్యూలైన్‌లో ఉన్న తల్లుల పరిస్థితి వర్ణనాతీతం. తిరుమలలో టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. శ్రీనివాసుడిని దర్శించుకునేందుకు 31 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. శనివారం నాడు స్వామివారిని 82,811 మంది భక్తులు దర్శించుకోగా, 34,913 మంది తలనీలాలు సమర్పించారు. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.24 కోట్లు వచ్చింది. మరోవైపు తిరుమలలో పోలీసుల హైఅలర్ట్ కొనసాగుతోంది. నిఘావర్గాల హెచ్చరికలు, ఎస్పీ హర్షవర్ధన్ ఆదేశాలతో చెకింగ్స్ చేపట్టారు. బస్టాండ్లు, హోటళ్లు, మఠాల వద్ద బాంబ్, డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఘాట్ రోడ్లలో పలుచోట్ల వాహనాలను తనిఖీ చేస్తున్నారు.

## తెలంగాణ కొత్త సీఎస్‌గా కే రామకృష్ణారావు

కొత్త సీఎస్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.

### భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

పరిపాలనలో ప్రక్షాళన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్పులు చేపట్టారు. ఈ మేరకు నిర్వహణ అవసరాల దృష్ట్యా పలువురు అధికారులను బదిలీ చేశారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్.. ఇండస్ట్రీ ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్.. పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్ కుమార్.. పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా టీకే శ్రీదేవి.. కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్.. ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితా సబర్వాల్.. పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శిగా ఇలంబర్తి.. జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె.శశాంక.. జెన్‌కో సీఎండీగా ఎస్.హరీష్.. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల.. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ.. దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్.వెంకటరావు.. సెర్ప్ అదనపు సీఈవోగా పి.కాత్యాయనీదేవి నియమితులయ్యారు.

## ఏపీలో కాంగ్రెస్ పార్టీ నేత దారుణ హత్య

ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాత కక్షలే కారణమని పోలీసులు స్పష్టం చేశారు. మృతుడు లక్ష్మీ నారాయణపై గతంలో అనేక కేసుల్లో నిందితుడని పోలీసులు తెలిపారు. ఆలూరిలోని వైకుంఠం శ్రీరాములు అనే వ్యక్తి హత్య కేసులో అతడు ప్రధాన నిందితుడని చెప్పారు. గుంతకల్లులో సెటిల్‌మెంట్లు దందాల కోసం లక్ష్మీనారాయణ కార్యాలయం సైతం ఏర్పాటు చేసుకున్నాడని వివరించారు. అయితే ఓ సెటిల్‌మెంట్ చేసి మధ్యాహ్నం ఇంటికి వెళ్లున్న సమయంలో కాపు కాచి ప్రత్యర్థులు అతడిని హత్య చేశారన్నారు.

### స్పందించిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల..

కాంగ్రెస్ పార్టీ నేత లక్ష్మీనారాయణ దారుణ హత్యపై ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలా రెడ్డి స్పందించారు. ఆలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ దారుణ హత్య ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. లారీతో ఢీ కొట్టి,వేట కొడవళ్ళతో నరికి ఆయనను చంపారని తెలిపారు. ఈ హత్య ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. ఈ హత్యపై పోలీసు శాఖ అత్యున్నత విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈ హత్య కేసులో నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. లక్ష్మీ నారాయణ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

# స్వామి వారి చందనోత్సవం.. సమీక్షించిన హెూం మంత్రి

మొదటి పేజీ తరువాయి



వారి చందనోత్సవంకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆదివారం సింహాచలంలో స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. అనంతరం చందనోత్సవంకు సంబంధించిన ఏర్పాట్లును ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలను దేవస్థానం ఉన్నతాధికారులకు ఆమె చేశారు. అనంతరం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. చందనోత్సవం నేపథ్యంలో సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. శ్రీ వరహా లక్ష్మి నరసింహ స్వామి వారిని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. అయితే అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలతో ముగిస్తాయని స్పష్టం చేశారు. సింహాచలం పరిసర ప్రాంత్రాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.ఇక భక్తుల కోసం పెద్ద సంఖ్యలో బస్సులను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చందనోత్సవం సందర్భంగా సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా.. వివిధ శాఖల ఉన్నతాధికారుల సమన్వయంతో దేవస్థానం ఉన్నతాధికారులు ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఐదుగురు మంత్రుల బృందం ఈ చందనోత్సవం ఏర్పాట్లుపై సమీక్షించారని మంత్రి అనిత గుర్తు చేశారు. ఈ ఏడాది స్వామి వారి చందనోత్సవానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఎన్డియే ప్రభుత్వంలో ఇటీవల వివిధ ఆలయాల్లో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. అంతకు ముందు ఇక స్వామి వారిని దర్శించుకొనేందుకు సింహాచలం దేవాలయానికి వచ్చిన హెూం మంత్రి వంగలపూడి అనితకు ఆలయ మర్యాదలతో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత పండితులు ఆమెకు వేద ఆశీర్వచనం చేశారు. తదానంతరం మంత్రి అనితకు స్వామి వారి చిత్ర పట్నాన్ని, ప్రసాదాన్ని ఆమెకు ఆలయ అధికారులు అందజేశారు. ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలో అప్పన్న చందనోత్సవం జరగనుంది. ఏడాది పొడవునా చందనరూపుడై ఉండే శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆ ఒక్కరోజే భక్తులకు నిజరూప దర్శనమిస్తారు. అందుకోసం రాష్ట్రం నుంచే కాకుండా.. ఇతర రాష్ట్రాల నుంచి సైతం భారీగా భక్తులు తరలివస్తారు.ఈ నేపథ్యంలో ఏర్పాట్లను హెూం మంత్రి అనిత సమీక్షించారు.

## ఉగ్రదాడి కారకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు'- ప్రధాని మోదీ వార్నింగ్?

మొదటి పేజీ తరువాయి



తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రదాడి తనను ఎంతగానో కలచివేసిందని, ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపోతున్నాడని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి బాధితులకు భరోసా ఇచ్చారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ, ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని, ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. "పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది. ఇలాంటి సమయంలో కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొనటం, పాఠశాలలు, కళాశాలల్లో చైతన్యం, నిర్మాణ పనుల్లో వేగం, ప్రజాస్వామ్యం బలోపేతం, పర్యాటకుల సంఖ్య రికార్డ్ స్థాయిలో పెరగటం, ప్రజల ఆదాయం పెరగటం, యువతకు నూతన అవకాశాలు పెరగటం దేశం, జమ్ముకశ్మీర్ శత్రువులకు మింగుడు పడలేదు. ఉగ్రవాదులు, వారిని వెనకుండి నడిపించేవారు కశ్మీర్ మళ్లీ నాశనం కావాలనుకున్నారు. అందుకే ఇంతపెద్ద కుట్ర పన్నారు. బాధిత కుటుంబాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. వారికి న్యాయం లభిస్తుంది. న్యాయం లభించి తీరుతుంది. ఉగ్రదాడి చేసినవారికి, అందుకు కుట్ర చేసిన వారికి గట్టిగా బదులిస్తాం."

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

ఉగ్రవాదంపై పోరాటం, దేశ ప్రజల ఐక్యత, 140కోట్ల మంది ప్రజల సంఘీభావం దేశానికి అతిపెద్ద బలమన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# బీఆర్ఎస్ రజతోత్సవం.. తెలంగాణకు గర్వకారణం




బీఆర్ఎస్ రజతోత్సవం ఒక పార్టీ 25 ఏండ్ల ప్రస్థానం మాత్రమే కాదు. ఇదొక ఉద్యమ స్వప్నం.. ఒక రాష్ట్ర ఆకాంక్ష, లక్షలాది ప్రజల కలల ఫలితం. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు బీఆర్ఎస్ చేసిన పోరు, ఉద్యమ రథసారథి కేసీఆర్ పోరాటపటిమ, తెలంగాణ కోసం ఆయన ప్రదర్శించిన తెగువ, తెలంగాణ సాధన, ఆ తర్వాత స్వరాష్ట్రాన్ని ప్రగతిపథంలో పయనింపజేసిన తీరు, ప్రజల జీవితాల్లో తెచ్చిన మార్పు తదితర అంశాల గురించి ఈ చరిత్రాత్మక సందర్భంలో విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణ ఏర్పాటును కలలో కూడా ఊహించలేని పరిస్థితుల్లో 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించారు. స్వరాష్ట్ర ఏర్పాలు కలను సాకారం చేసేందుకు కేసీఆర్ కఠోర దీక్ష చేశారు. పద్నాలుగేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పోరాటాలు చేశారు. ఎన్నో అడ్డంకులను ఎదుర్కొన్నారు. ఆటుపోట్లు ఎదురైనా ఉద్యమ కెరటమై ఎగిసెగిసి మీదికి దూకారే తప్ప, వెనకడుగు వేయలేదు. కేసీఆర్ దీక్షాదక్షతలు, విద్యార్థుల ఆత్మబలిదానాలు కలగలిసి 2014లో మూడున్నర కోట్ల మంది కలలను నిజం చేశారు. తెలంగాణ అవనిపై గులాబీ జెండా ఎగరడం బీఆర్ఎస్, కేసీఆర్ గెలుపు మాత్రమే కాదు, ప్రతి తెలంగాణ బిడ్డ గెలుపు. తెలంగాణ సాధన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు శ్రమించింది. ప్రగతికి పట్టం కట్టింది. రైతుబంధు, రైతుబీమా, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, మిషన్ భగీరథ లాంటి అనేక బృహత్తర పథకాలకు కేసీఆర్ అంకురార్పణ చేశారు. కేటీఆర్ కృషితో హైదరాబాద్ ప్రపంచ స్థాయి ఐటీ హబ్‌గా మారింది. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ అభివృద్ధి పథంలో నడవడంలో కేటీఆర్ పాత్ర కీలకం. ఆధునిక ఆలోచనలు, ప్రజలతో నేరుగా మమేకమవడం, ప్రజా సమస్యలను పరిష్కారం చూపడంలో పరిణతి, విశాల దృక్పథం.. అన్ని కలగలిసిన సరికొత్త రాజకీయాలకు కేటీఆర్ నాంది పలికారు. హైదరాబాద్ సహా తెలంగాణవ్యాప్తంగా మౌలిక వసతులను కల్పించి, టీఎస్ ఐపాస్ లాంటి వినూత్నమైన విధానాలను తీసుకొచ్చి అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించారు. ఐటీ రంగంలో భారీగా పెట్టుబడులు తీసుకొచ్చి, హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దారు. తెలంగాణ అభివృద్ధి పట్ల కమిట్‌మెంట్, తెలంగాణపై ఆయనకున్న అమితమైన ప్రేమ ఇందుకు ప్రేరణనిచ్చాయి. బీఆర్ఎస్ సౌతాఫ్రికా విభాగం తరఫున తెలంగాణ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం దక్కడం నా అదృష్టం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకపోతే నాకు ఈ అవకాశం దక్కేది కాదు. ఇది పార్టీ పదవి కాదు, నన్ను నమ్మి కేసీఆర్, కేటీఆర్ నాకు అప్పగించిన బాధ్యత. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడంతో నాకు సౌతాఫ్రికాలో ఎంతో గుర్తింపు వచ్చింది. చాలామంది ప్రముఖులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఇదంతా కేసీఆర్ దయవల్లనే అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. నాకు ఈ అవకాశం ఇచ్చిన పార్టీకి, ముఖ్యంగా కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఈ రజతోత్సవ సభ ద్వారా గతం పట్ల గర్వంతో పాటు భవిష్యత్తుపై దృఢమైన నమ్మకంతో బీఆర్ఎస్ శ్రేణులు ముందుకుసాగాలి. ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇంటి పార్టీ బీఆర్ఎస్ మరోసారి అధికారం చేపట్టి, కాంగ్రెస్ పాలనలో అగాథంలోకి పడిపోయిన తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెడుతుందన్న ప్రగాఢ విశ్వాసంతో మనమంతా మరో ఉద్యమానికి సిద్ధం కావాలి.

## మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు..

# ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?



వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్దకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

### షుగర్ పూర్తిగా మాయం..

డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

### చర్మ సమస్యలకు..

మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి. అనంతరం ఆ పొడిని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. దీన్ని రాత్రి పూట మొటిమలపై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేయాలి. అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15-20 నిమిషాలు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది. ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. ముఖం అందంగా కనిపిస్తుంది.

### జుట్టు పెరిగేందుకు..

మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి. గొంతులో గరగర, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# మహబూబాబాద్ జిల్లా పద్మశాలి సంఘం (తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అనుబంధం) సన్నాహక సమావేశం



**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పద్మశాలి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీకమిటీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖమర్తపు మురళి గారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడు చిలకమారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి పద్మశాలి కుల బాంధవులు సంఘ నాయకులు అభిమానులు హాజరయ్యారు.ఈ సమావేశంలో ముందుగా కాశ్మీర్ పహెల్గాం లో ఉగ్రవాద ముష్కర్ల దాడి లో 26 మంది ప్రాణాలు కోల్పోయిన వారికి ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.అనంతరం వివిధ మండలాల నుండి గ్రామాల నుండి విచ్చేసిన కుల బాంధవులు తమ తమ సమస్యలు,కులానికి కులం కుశంగా పనిచేసే విధంగా ఉండాలని మన సంఘం పదిమందిలో చెప్పుకునే విధంగా ఉండాలని మన సంఘాన్ని ఆదరించే విధంగా అభిమానించాలని,మన సమస్యలను మనమే పరిష్కరించుకొని ప్రభుత్వ నుండి మనకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు మరియు మన కులానికి ఉండబడినటువంటి చేనేత హైన్లూమ్స్,పవర్ లూమ్స్,చిన్నపాటి పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించి మన కుటుంబాల్లో వెలుగులు నింపే విధంగా కృషి చేయాలని తమ తమ సలహాలు అందించారు.అదే విధంగా మన కమ్యూనిటీ పరంగా ఒక వివాహ వేదికను ఏర్పాటు చేయాలని మరియు చేనేత ల పరిశ్రమలను ప్రోత్సహించే విధంగా,ప్రతి మండలానికి కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తారని,మన కులదైవమైన మార్కండేయ దేవాలయం నిర్మించుకొనుటకు కొరకు తమ వంతుగా స్థల సేకరణ చేస్తే మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా అధ్యక్షులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో మన పద్మశాలి ప్రాంత సంఘానికి దాదాపుగా 400 కోట్ల రూపాయల,స్విఫ్ట్ ఫండ్ రుణాలు మాఫీ చేసిందని,గత ప్రభుత్వాలు ఏమి చేయకున్నా మన కులాల్ని పక్కన పెట్టినా కూడా ప్రస్తుత ప్రభుత్వం మా కులానికి ఎంతో ప్రాముఖ్యతనిస్తుందుకు క్యాబినెట్ మంత్రులకు, తెలంగాణ ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఆ సంఘం తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఇకముందు మా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం కుటుంబ సభ్యులకు మున్ముందు ప్రభుత్వం నుండి మాకు వివిధ ఇన్స్టిట్యూషన్స్లో చదువుకొని ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహకాల అందించాలని, డబల్ బెడ్రూంలో,పెన్షన్లు, రాజీవ్ యువ వికాస్ పథకం కూడా మా కుల సంఘానికి ప్రాధాన్యతను అందిస్తుందని అన్నారు.సన్నాహక సమావేశం అనంతరం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహబూబాబాద్ జిల్లా పూర్తి కమిటీని నిర్ణయించడం జరిగింది. అధ్యక్షులు చిలక మారి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ వన్నాల సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల నరసయ్య, కోశాధికారి బొమ్మ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వనపర్తి వెంకటేశ్వర్లు (గుర్తు మండలం),కారంపాడి ఉపేందర్ (మరిపెడ),మామిడాల శ్రీనివాస్ (కేసముద్రం),వంగ అమరేందర్ (తొర్రూర్),దేవరశెట్టి మల్సూర్ (కొరవి) కార్యదర్శులు,నామని సదానందం (గూడూరు), వెల్దండ వేణు(కొత్తగూడ), బుధారపు రమేష్ ముఖ్య సలహాదారులు మాద శ్రీనివాస్(డోర్నకల్), వేముల యాకాంబ్రాం (గూడూరు), ముల్క కృష్ణమూర్తి (మహబూబాబాద్), గుండ మార్కండేయ తొర్రూర్ గా ప్రకటించారు.అనంతరం జిల్లా అధ్యక్షులను పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మల్సూర్,వెల్దండి వేణు, పరికపండ్ల అశోక్, ఆదినారాయణ,కొమ్మకుల రాజేశ్వర్,నామాని సదానందం, భాస్కర్,రాపాక కృష్ణ,తాటిపాముల రవి, శ్రీనివాస్,బుధారపు రమేష్,బాసిన శ్రీనివాస్ , బాల్నే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసులు జారీ చేయాలి

**పౌర సరఫల అధికారులకు, కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు**

**దాన్యం కొనుగోల లో జాప్యం తగదని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటా**

**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** జూలూరు పిఎసిఎస్ సీఈవో అధికారుల కు షో కాస్ నోటీసులు జారీ చేయాలని, జిల్లా పౌరసరఫల అధికారులను ,కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.ఆదివారం బీబీనగర్ మండలంలోని, పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ,పోచంపల్లి మండలం భూధన్ పోచంపల్లి, జూలూరు పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు మెరుగు పరచాలన్నారు.ధాన్యం కొనుగోళ్ల ను వేగవంతం చేయాలి.కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు తరలించాలి అని సూచించారు.ధాన్యం కొనుగోళ్లలో జాప్యం తగదని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ధాన్యం కొనుగోళ్ల జాప్యానికి సంబంధిత బీబీనగర్, జూలూరు పిఎసిఎస్ సీఈవో అధికారులకు షోకాస్ నోటీసు జారీ చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు.మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రవాణా చేపట్టి మిల్లులకు తరలించాలన్నారు.ఇకనైనా ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే రైతులకు నీడ కొరకు టెంట్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు వసతి కల్పించాలని, వడదెబ్బ తగలకుండా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాల న్నారు.అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని రైతులు తమ ధాన్యాన్ని భద్రపరుచుకునేందుకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాల న్నారు.రైతులు ధాన్యంను



కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన నాటినుండి తేమశాతం వచ్చేవరకు ప్రతిరోజు తేమశాతం పరిశీలిస్తూ రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట సివిల్ సప్లై అధికారులు ఏఎస్ఓ రోజా రాణి, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల హననం రాజ్యాంగ విరుద్ధం

**ఆపరేషన్ కగార్ ను విరమించుకోవాలి**

**శాంతి చర్చలు ప్రారంభించాలి**

**అడవులను ఆదాని,అంబానీలకు కట్టబెట్టే కుట్రలు మానుకోవాలి**

**వామపక్ష ,సామాజిక ,ప్రజా సంఘాల నేతలు**

**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన :** చత్తీస్గఢ్ లోని కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలని,శాంతిని నెలకొల్పాలని, చర్చలు జరపాలని, వామపక్ష పార్టీల నాయకులు మరియు సామాజిక ప్రజా సంఘాల నేతలు కేంద్రాన్ని ఆదివారం డిమాండ్ చేశారు.కేంద్ర బలగాలను వెనక్కి తీసుకోవాలని,కేంద్ర ప్రభుత్వ మారణకాండ కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు,సిపి(ఐ)ఎం పార్టీ ప్రతినిధి చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పనిగట్టుకొని హింసకు తెరలేపడం,మారణహోమం సృష్టించడం భారతదేశం ఆటవిక రాజ్యం కాదన్నారు.ఈ దేశంలోని అడవులలో నిక్షిప్తమై ఉన్న విలువైన ఖనిజ సంపదను ఆదాని, అంబానీలకు కట్టబెట్టడానికే కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను అంతం చేయడానికి పూనుకున్నదని వారన్నారు.అడవులను కాపాడుతున్న ఆదివాసీలను ఏరివేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదన్నారు.దేశ సంపదను కాపాడుతున్న వారిపై కేంద్ర ప్రభుత్వం యొక్క చర్యలు దుర్మార్గమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏకపక్షంగా ఈ దేశ పౌరులను చంపడం విద్రోహపూర్వక చర్య అన్నారు. సిఐఎంఎల్



న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున మాట్లాడుతూ దేశంలోనే మేధావులు బుద్ధి జీవులు చర్చలతో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించిన సూచన మేరకు సాయిధ పోరాటాన్ని ఎంచుకున్న మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించినప్పటికీ గత కొన్ని మాసాలుగా కేంద్ర ప్రభుత్వం వేయిల కోట్ల రూపాయలను వెచ్చించి నరమేధాన్ని సృష్టిస్తుందని,ప్రజాస్వామ్య మునగడకు ఇలాంటి చర్యలు తీవ్ర ప్రమాదం అని వారన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హననం చేసే అధికారం కేంద్రానికి లేదన్నారు. రాజ్యాంగానికి లోబడి తక్షణమే శాంతి చర్చలు ప్రారంభించాలని,ఆదివాసి హక్కులను కాపాడే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అధినేత అయిన రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగం పట్టుకుంటే సరిపోదని ఆ రాజ్యాంగంలో ప్రస్తావించబడిన ఆదివాసి హక్కులను కాపాడే దిశగా తమ గొంతును విప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి,సిపిఎంఎల్ (ఎన్.డి.ఆర్)రాష్ట్ర నాయకులు కె.అనంతరెడ్డి,ప్రజాఫ్రంట్ జిల్లా బాధ్యులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన ఆదివాసీల ఆకాంక్షలు పట్టించుకోకుండా, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా మానవ రహిత పైలట్ లను ఉపయోగించి చత్తీస్గఢ్ అడవులను శత్రుదేశం గా ప్రకటించుకొని సైనిక బలగాలతో చేస్తున్న నరమేధం ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యలు అన్నారు.విధ్వంసక అభివృద్ధి నమూనాను అడ్డంపెట్టుకొని బిజెపి ఫాసిస్టు విధానాలతో ముందుకు పోతుందన్నారు. ప్రజాస్వామిక డిమాండ్లను పట్టించుకోకుండా బిజెపి ఏకపక్షంగా ముందుకు పోతున్న విధానం చూస్తే అడవులను ఆదివాసీలను అన్యాక్రాంతం చేసి ఖనిజ సంపదను వెలికితీయడానికేనని స్పష్టమవుతుందన్నారు. గత కొన్ని నెలల నుంచి సుమారు 500 మంది ఆదివాసీలను,మావోయిస్టులను కాల్చి చంపినా ఈ దేశంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గాని,ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ కు గాని ఏం మాత్రం పట్టింపు లేదన్నారు.తక్షణమే కర్రెగుటల్లో కూంబింగ్ ఆపివేయాలని ఆదివాసి హక్కులను కాపాడాలని శాంతి చర్చలు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గాదపాక రమేష్,సి.పి.యు.ఎస్.ఐ జిల్లా కార్యదర్శి గద్దపాటి సురేందర్,తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ,బొమ్మ పాల అశోక్,టీఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఐతగోని జనార్దన్ గౌడ్,విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయకుమార్,ప్రజా సంఘాల నాయకులు చింతా నరసింహ,ఏడుకొండలు వెంకటేశం కెవిపిఎస్ నాయకులు బొల్లు రవీందర్,రావుల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల పట్ల బిఆర్ఎస్ వైఖరి తెలియచేయాలి



**హన్మకొండ, తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక అద్వర్యంలో అత్యవసర నిర్ణయం తీసుకుని హసన్ పర్తి లో ఉద్యమకారుల ఆద్వర్య.లో ధర్నా చేయడం జరిగింది .బి ఆర్ ఎస్ సభకు పోయే జనాన్ని ఉద్దేశించి ఉద్యమకారుల పట్ల కే సి ఆర్ తమ వైఖరిని తెలియచేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమార స్వామి బి ఆర్ ఎస్ పార్టీని కోరారు.ఈ ధర్నాలోతెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర నాయకులు గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేసిఆర్ చావు నోట్లో తలపెట్టి తప్పించుకున్నారు తెలంగాణ నేనే తెచ్చిన అని గొప్పలు చెప్పుకుంటున్న ఎంతోమంది ఉద్యమకారుల త్యాగాలతోటి ఆత్మ బలిదానాలతో తెలంగాణ సాధించుకున్నాం ఏర్పడ్డ తెలంగాణలో కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో ఉద్యమకారులను విస్మరించి తెలంగాణకు వ్యతిరేకంగ పనిచేసిన వారిని అందలం ఎక్కించి కళాకారులను గుర్తించక పోగ తెలంగాణ సాధించడం కోసం సర్వస్వం కోల్పోయిన ఉద్యమకారులను.కళాకారులను విస్మరించారు.తెలంగాణకులో వలసాంధ్ర పాలకుల మూతులు నాకిన వారిని పార్టీలో చేర్చుకొని అధికారం కట్టబెట్టి అందలమెక్కించారు అసలైన ఉద్యమకారులను విస్మరించారు బంగారు తెలంగాణ తెస్తానని ప్రజలకు ఉచిత పథకాలను అలవాటు చేసి అప్పుల తెలంగాణగా మార్చినారు ఈనెల 27వ తారీకు ఆదివారం రోజున హనుమకొండలో తెలంగాణ 25 రజితోత్సవాలు జరుపుకుంటున్నారు కానీ తెలంగాణ రాష్టం సిద్ధించడానికి కారణమైన ఉద్యమకారుల పట్ల మరియు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం పట్ల తమ బి ఆర్ ఎస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల బి ఆ నాయకులను రానున్న రోజుల్లో గత ఎన్నికలలో జరిగిన అనుభవాలు ఎదురవుతాయని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక బి ఆర్ ఎస్ పార్టీకి తెలియ చేస్తున్నాం. ఈ అత్యవసర సమావేశానికి నవరత్న ఆనంద్ అధ్యక్షత వహించగా తెలంగాణ ఉద్యమనాయకులు అంకుశావళి .హాజీ. నవీన్. రామకృష్ణ. దార సూరి. చెరుకు ప్రవీణ్. షేక్ బాబు మరో 10 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి!

**ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి!!**

**పోచంపల్లి, తెలంగాణ సేన న్యూస్ :** చత్తీస్ ఘడ్ - తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నదని, ఆ ప్రాంతంలో ఉన్న సాయుధ బలగాలను వెంటనే వెనక్కి రప్పించాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ కి వ్యతిరేకంగా పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తెలంగాణా-చత్తీస్ఘడ్ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారనీ, ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్ ల



ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయనీ, 3 రోజులుగా పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 80 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయనీ, ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయనీ, కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ, అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నదనీ, కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ ప్రాంత మంత్రి సీతక్క కూడా స్పందించి ములుగు, చర్ల ప్రాంతాల్లో ఉన్న బలగాలను వెనక్కి పంపే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గోరుగంటి ముత్యాలు, పోతగాళ్ల నరసింహ, సంతోష్, కుమార్, సంజయ్, మహేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలు, సంచార జాతులకు

**275వ అన్నదాన కార్యక్రమము**



**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో వివిధ ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్ ఫుట్ పాత్ల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల వారిని గుర్తించి ఆహారం అందిచాము. నిరాశ్రయులకు ఆశ్రయం కలిపించి జీవనోపాధి పొందేలా కుటీరపరిశ్రమలను నెలకొల్పి స్వయం ఉపాధి పథకాలను చేపట్టితే నిరాశ్రయులులేని రాష్ట్రంగా మారుతుంది. సంచారజాతులవారు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటు రోడ్ల పక్కనే జీవితం సాగిస్తున్నారు, వారికి వసతి సౌకర్యం కలిపించి ఆహారం, వైద్యం అందించాయి, సంచారజాతుల కుటుంబాల చిన్నారులకు విద్యను అందించే ఏర్పాటు చేయాలి. ఈ 275వ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు అఖిల్, శిరీష మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ నిరవధిక సమ్మెకు మద్దతు పలికిన తీన్మార్ మల్లన్న

**కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల జేఏసీ నిరవధిక సమ్మెకు తీన్మార్ మల్లన్న మద్దతు పలికారు**

**తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ జేఏసీ నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు**

**అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమ్మెకు మద్దతుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతు పలికారు**

**తెలంగాణ సేన న్యూస్ :** విశ్వవిద్యాలయాల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను బడ్జెట్ , సెల్ఫ్ ఫైనాన్స్ క్రమ బద్ధికరించాలని కోరుతూ, చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా వారు పాల్గొనడం జరిగింది ఈకార్యక్రమంలో హరి శంకర్ గౌడ్ , కర్త వట్టె జానయ్య యాదవ్ ,ఓదెలు యాదవ్ , నర్సన్న ,సుదర్శన్ , చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడుదారులకు కొమ్ము కాస్తుంది

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పండు**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** కార్పొరేట్ పెట్టుబడిదారులకు వత్తాసు తో, కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని , సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ఆరోపించారు. మేడే జయప్రదం చేయాలని ఆదివారం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.కార్మికుల పండుగ మేడే ను జయప్రదం చేయడానికి అన్ని రంగాల వర్గాల కర్షక ,కార్మిక వర్గాల ముందుకు రావాలని కోరారు. సందర్భంగా ప్రపంచ కార్మిక దినోత్సవం కార్మికుల పండుగ మేడే ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.పాండు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్యంగా అమెరికా దేశంలో చికాగో నగరంలో, పెట్టు బడి దారుల విధానాలకు వ్యతిరేకంగా పని గంటలు తగ్గించాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, చేసిన అనేక పోరాటాల ఫలితంగా వేలాదిమంది కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు తో సాధించుకున్నదే మేడే పండుగ అని వివరించారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కార్మిక వర్గం చేసిన ప్రాణ త్యాగాలు పోరాటాలను నిర్వీర్యం చేస్తూ, దేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టు బడుదారులకు వత్తాసు పలుకుతూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ, కనీస వేతనాలు అమలు చేయకుండా, కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా చేస్తున్నాయని ధ్వజమెత్తారు. నేటికీ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండ వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయని ఆవేదన వెలుగుచ్చారు. కార్మిక వర్గ ప్రాణ త్యాగాలతో ఏర్పడిన మేడేను కార్మిక వర్గం కుల మత ప్రాంతాలకు అతీతంగా పండుగలాగా జరుపుకోవాలని వారోత్సవాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సత్తయ్య, రామకృష్ణారెడ్డి, బందెల ఎల్లయ్య ,నరసయ్య, వెంకటేశం, కోటేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిర్వహించారు. ప్రతి అమావాస్య సందర్భంగా చేపట్టే కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 28 ఆదివారం రోజున అమావాస్య సందర్భంగా చీకటిమల్ల రాములు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. రోగులు వారి బంధువులకు భోజనాన్ని వడ్డించి స్వీకరించారు. సందర్భంగా గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి ,చీకటి మల్ల రాములు, బద్దం శ్రీనివాస్ రెడ్డి, కపిల్ యాదగిరి ఇతర వైశ్య సోదరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ

**40 మందికి 20 లక్షల రూపాయల విలువైనవి**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల పంపిణీ భువనగిరి ఎంపీ చామల కుమార్ రెడ్డి చేశారు.ఆదివారం పెద్ద అంబర్ పేట లోని తన క్యాంపు కార్యాలయంలో వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సలు పొందిన నిరుపేదలకు అందజేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొంది, సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి తన సిఫారసులతో 40 మంది లబ్ధిదారులకు 20 లక్షల విలువ గల చెక్కులనుఎంపీ పంపిణీ చేశారు.

# మోత్కూర్ పట్టణ కేంద్రం నుంచి భారీగా కదిలిన తెలంగాణ శ్రేణులు

**తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ నాయకత్వం వర్ధిల్లాలి బి ఆర్ ఎస్ జిందాబాద్ అంటూ మారుమ్రోగిన నినాదాలు.**



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 28 :** జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం నుంచి బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు భారీ ఎత్తున జనాలను తరలించారు.తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గ్యాదర్ కిషోర్ నాయకత్వం వర్ధిల్లాలి. బి.ఆర్.ఎస్ పార్టీ జిందాబాద్ అంటూ ఓరెత్తిన నినాదలతో కదిలారు.ఆరెగూడెం ఇందిరా నగర్ పట్టణంలోని రాజన్నగూడెం 6 వ వార్డ్ లోని ఇందిరానగర్ కాలనీ నుండి రజతోత్సవ సభ విజయవంతం చెయ్యడం కోసం ఇందిరానగర్ బిఆర్ఎస్ నాయకులు దాసరి తిరుమలేష్ సారథ్యంలో సభ దగ్గరలోకి చేరుకున్న సందర్భంలో భోజనాలు చేసి సభకు వెళ్లే సమయంలో నినాదాలు చేస్తున్న కిశోరన్న సైనికులు జిట్ట సాయి కుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, కొంగరి మల్లేష్ కందుకూరి సురేందర్, గడ్డం స్వామి, జిట్ట చింతయ్య, కందుకూరి యాకులు, దాసరి కనుకయ్య, దాసరి ఏలెందర్, దాసరి నర్సింహా, కందుకూరి యాదగిరి, కొంపెల్లి నర్సింహా, దాసరి నరేష్, దాసరి శ్రీను, జిట్ట నర్సింహా, దాసరి ఏలెందర్, గజ్జెల్లి పండు, పందులు సురేష్, జిట్ట యాదగిరి, దాసరి మహేష్, కందుకూరి అజయ్, భూషిపాక సాయి, భూషిపాక ఏలెందర్ భూసి అంజి ప్రశాంత్, దాసరి మల్లికార్జున్, సిరిపురం నర్సింహా, దాసరి యాదగిరి, సైదులు, వెంకన్న, సైదులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

సోమవారం 28 - 04 - 2025

# మరోసారి అటకెక్కిన బీసీ కోటా!

ప్రజాస్వామ్యం ముసుగులో నడుస్తున్న నిచ్చెనమెట్ల కులస్వామ్యంలో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు గడుస్తున్నప్పటికీ బీసీ కులాలు పాలకుల చేతుల్లో నయవంచనకు గురవుతూనే ఉన్నాయి. ఇందుకు నిదర్శనంగా ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీ కోటాను 42 శాతం వర్గీకరణతో అమలుచేస్తామని చెప్పింది. అందులో భాగంగా రెండు బీసీ బిల్లులను ప్రతిపక్షాల సంపూర్ణ మద్దతుతో ఏకగ్రీవంగా శాసనసభ, శాసనమండలిలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపించి మరోసారి బీసీ రిజర్వేషన్లను పద్ధతి ప్రకారం అటకెక్కించింది.బీసీ సంఘాలను, మేధావులను మొత్తం బీసీ సమాజాన్ని మభ్యపెట్టే ప్రయత్నమే ఇది. రాజ్యాంగంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లోని లోపాల ఆధారంగా వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పులు బీసీ కులాలకు శాపంగా మారాయి. రాజ్యాంగంలో వెనుకబడిన కులాలను కాస్త వెనుకబడిన తరగతులుగా, వెనుకబడిన పౌరులుగా చిత్రీకరించిన పరిస్థితి. ఇప్పటికిప్పుడు బీసీ కోటా 42 శాతం అమలుచే యలేమనేది కాంగ్రెస్ పెద్దలకు తెలియని అంశం కాదు.కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల కంటే ముందు బీసీ కోటా 42 శాతానికి పెంచి వర్గీకరణ ద్వారా అమలుచేస్తామని బీసీ ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలించినట్టయితే, సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం 2010లో కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అమలుపై ప్రత్యేకమైన మూడు నిబంధనలను పెట్టింది. వాటిలో మొదటిది, వెనుకబడిన తరగతుల పౌరుల వెనుకబాటుకు సంబంధించి ప్రత్యేక బీసీ కమిషన్ ద్వారా ఆమోదయోగ్యమైన లెక్కలు తీయాలి.రెండవది, ఆ లెక్కల ద్వారా బీసీ కోటాను నిర్ధారించాలి. మూడవది, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్లతో కలిపి 50 శాతం నిలువు రిజర్వేషన్లు దాటకూడదని తెలిపింది. ఇదే తీర్పులో అసలు సామాజికంగా వెనుకబడిన తరగతుల జాబితా విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, స్థానిక సంస్థల్లో వెనుకబడిన పౌరుల జాబితా వేరుగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలను తప్పుబట్టింది. ఎందుకంటే భారత రాజ్యాంగం ఆర్టికల్ 15 (4), 15 (5), 16(4) ప్రకారం బీసీ కులాలను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులుగా గుర్తించారు. అదే స్థానిక సంస్థల్లో ఆర్టికల్ 243 ప్రకారం బీసీ కులాలను వెనుకబడిన పౌరులుగా గుర్తించారు. భారత రాజ్యాంగంలో బీసీ కులాలను గుర్తించేవిధంగా అధికరణలు లేకపోవడం నేడు బీసీ కులాల పాలిట శాపంగా మారింది. ఈ సమస్యలన్నీ పాలకులకు తెలియనివి కావు. సుప్రీంకోర్టు 2021లో మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవలి వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసు తీర్పులో బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలంటే ట్రిపుల్ టెస్ట్ ద్వారానే అమలు చేయాలని, లేనట్లయితే బీసీ రిజర్వేషన్లు లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.2022లో సుప్రీం కోర్టు సురేశ్ మహాజన వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసు తీర్పులో మధ్యప్రదేశ్ స్థానిక సం స్థల ఎన్నికలకు సంబంధించి ట్రిపుల్ టెస్ట్ ద్వారానే స్థానిక సంస్థల్లో బీసీ కోటా అమలు చేయాలని, మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని, బీసీ గణాంకా లు లేకపోతే బీసీ రిజర్వేషన్లు అమలుచేయవలసిన అవసరం లేదని, ప్రతి ఐదేండ్లకు రాజ్యాంగ నిబంధనల ప్రకారం తప్పనిసరిగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వంతో సహా దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను, కేంద్రపాలిత ప్రాంతాలను 2022లో సుప్రీం త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. అంటే 2022 నుంచి దేశంలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కోటా అమలుచేయాలంటే బీసీ గణాంకాలు తప్పనిసరి, అదే విధంగా మొత్తం నిలువు రిజర్వేషన్లు ఎస్సీ, ఎస్టీ కోటాతో కలిపి 50 శాతానికి మించి అమలుచేసే అవకాశం లేదు. అందులోభాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కులగణన చేసి బీసీ జనాభాను 56 శాతంగా తేల్చింది. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా అమలు చెయ్యడం కోసం, సుప్రీంకోర్టు 1992లో 9 మంది జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం ఓబీసీ రిజర్వేషన్లకు సంబంధించిన మండల్ కమిషన్ తీర్పులో ప్రధానంగా నిలువు రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధన విధిస్తూనే, ఒకవేళ బీసీ గణాంకాలు ఆమోదయోగ్యంగా ఉండి ప్రత్యేక పరిస్థితులు, బీసీల ప్రాతినిధ్యం లేనట్టయితే 50 శాతానికి మించి కూడా రిజర్వేషన్లు అమలు చేసుకోవచ్చని అదే తీర్పులో తెలిపింది. ఇదిలా ఉంటే గత బీఆర్ఎస్ 2022లో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచడం వల్ల నిలువు రిజర్వేషన్లు విద్య, ఉదోగాల్లో 54 శాతానికి చేరుకున్నది. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా తో కలిపి 64 శాతానికి చేరుకున్న విషయం అందరికీ విదితమే.భారత రాజ్యాంగ సమాఖ్య సిద్ధాంతం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిర్ధారించి అమలుచేసుకోవాలి. అంతేగానీ ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం అనుమతి అవసరం లేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బీసీ బిల్లులను అమలుచేసి బీసీ కులాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను వర్గీకరణ ద్వారా వెంటనే అమలుచెయ్యాలి. ఒకవేళ హైకోర్టు, సుప్రీంకోర్టులో ఎవరైనా కేసులు వేసినట్టయితే, ఆ కేసులను బీసీ కులాల విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యాల లెక్కలను కోర్టుల ముందు ఉంచి నెగ్గే ప్రయత్నం చేయాలి. లేనట్టయితే, సమాజం కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితులు లేవు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చొరవ తీసుకొని భారత రాజ్యాంగాన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. రాజ్యాంగంలో విద్య, ఉద్యోగ ఇతర అంశాలకు సంబంధించిన అధికరణల్లో బీసీ తరగతులను సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అధికరణల్లో కూడా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన కులాలుగా గుర్తించాలి లేదా బీసీ కులాలు ఓట్ల విప్లవం, రాజకీయ ప్రక్రియ ద్వారా ద్రవిడ ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని రాజ్యాధికారంలోకి రావాలి. లేనట్టయితే దేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు ప్రశ్నార్థకమే.

## పహల్గామ్ ఉగ్ర దాడికి పాల్పడిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి

ఘటనకు నిరసనగా భువనగిరి లో ముస్లిం ల కొవత్తుల ర్యాలీ





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 25 :** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని భువనగిరి పట్టణంలోని ముస్లింలు తెలిపారు.కాశ్మీర్ పహల్గాం బైసారన్ మైదానంలో అమాయక పర్యాటకులను దారుణంగా హత్య చేసిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని భువనగిరి పట్టణం లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తాలో విగ్రహం వరకు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో కోవత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మత పెద్దలు మౌలానా ఫెరోజ్, నాయకులు అతహర్, ప్రమోద్ కుమార్, అవేజ్ చీష్టి,రహీం అడ్వకేట్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం పచ్చటి బైసారాన్ మైదానంలో ఆహ్లాదకరమైన అనుభూతికి వెళ్లిన పర్యాటకులపై మంగళవారం ఉగ్రవాదులు పాశవికంగా కాల్పులు జరిపి, అమాయక ప్రజలను దారుణంగా హత్య చేసిన సంఘటన ఉగ్రవాదుల క్రూరత్వానికి నిదర్శనమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఘటనలో అమరులైన మరియు గాయపడ్డ వారికి సంఘీభావంగా ముస్లింలు ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వం పై జరిగిన దాడి అని ఇలాంటి అమానుష చర్యలు కేవలం రాక్షసులే చేయగలరని మండిపడ్డారు. దాడి చేసిన వారి పై కేంద్ర ప్రభుత్వం కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్ కిరణ్, పోతంశెట్టి వెంకటేష్, అంజయ్య, ఇరపాక నర్సింహా,షరీఫ్, రహీం ఖాన్ అడ్వకేట్ అత్తార్ సాజీద్,హఫీజ్, అమీన్, ఇంతియాజ్, సలాఉద్దీన్, ఇక్బాల్ చౌదరి, హనీఫ్ మెమన్, లాయిక్, మొహమ్మద్ అమానతుల్లా యూనుస్, నజీర్ రఫీ గౌరి,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటాల ప్రచారాల కోసం ప్రణాళికలు లేని నిర్మాణాలతో ప్రజలను ఇబ్బంది పెట్టే వద్దు

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** ఆర్భాటాల ప్రచారల కోసం ప్రణాళికలు లేని నిర్మాణ పనులు చేపట్టవద్దని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ విమర్శించారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీల లో అర్బన్ కాలనీ అన్నారు. రైల్వే స్టేషన్ వద్ద అండర్పాస్ రోడ్డు నిర్మాణం ప్రణాళికబద్ధంగా లేదని ప్రణాళిక బద్ధంగా లేని నిర్మాణాలు చేపట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైన విధానం కాదని ధ్వజమెత్తారు.అర్బన్ కాలనీ డెవలప్మెంట్ ఫోరం అధ్యక్షులు షేక్ రియాజ్ ల తో ఆదివారం నిర్మాణం పూర్తయిన అండర్ పాస్ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించి అనంతరం మాట్లాడుతూ ఆర్భాటాల కోసం ప్రచారాల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టే నిర్మాణాలు చేపట్టడం సరైన విధానం కాదని గతంలోనే స్థానిక కాంట్రాక్టర్కు మున్సిపల్ కమిషనర్ కు నిర్మాణం అనేది ప్రణాళిక బద్దంగా చేపట్టాలని నిపుణులతో నిర్మాణం విషయంలో చర్చించి అండర్పాస్ నిర్మాణం చేపట్టడం సరైన విధానం అని తెలిపిన పట్టించుకోకుండా నిర్మాణం చేపట్టడం వల్ల చిన్నపాటి వర్షానికి చెరువుకుంటలాగా మారి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు. అర్బన్ కాలనీ నుండి భువనగిరి పట్టణం లోకి రావడానికి ప్రత్యామ్నాయ మార్గంగా ఉన్న రైల్వే స్టేషన్ అండర్ పాస్ రోడ్డు నిర్మాణం పూర్తయిన ప్రజలకు ఉపయోగకరంగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అండర్ పాసు నిర్మాణం కోసం వామపక్షా పార్టీలు ప్రజా సంఘాలు పోరాటాలు చేసిన నిర్మాణం పూర్తయిన ప్రజలకు ఉపయోగకరంగా లేదని వారు అన్నారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి సోహెల్, ఎండి సాజిద్, జావీద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డు సమస్య పరిష్కారానికి ట్రాన్స్ఫర్ బిగింపు

తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తా విద్యుత్ ఏ ఈ సాయి కృష్ణ

కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ మాజీ ఫ్లోర్ లీడర్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 28 :** పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో , లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి విద్యుత్ ట్రాన్స్ ఫర్ ను బిగించి నట్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ మాజీ ఫ్లో లీడర్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ తెలిపారు.10 వ వార్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో లోవోల్టేజ్ సమస్యను విద్యుత్ అధికారులు పరిష్కారం చూపినట్లు తెలిపారు. గోవిందా చారి గల్లీలో ,సునీల్ అండ్ జబ్బర్ భాయ్ ఇంటి ముందట ,లోవోల్టేజ్ సమస్య వలన ఇబ్బంది పడుతున్నందున కాలనీ వాసులకు కొత్తగా స్తంభాన్ని బిగించి కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు అమర్చారు . సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో హై టెన్షన్ వైర్లను తొలగిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో ఎ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే దాన్ని పరిష్కరిస్తామని, విద్యుత్ ఏఈ సాయి కృష్ణ తెలిపారు . ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి మిగతా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.కార్యక్రమంలో బాలేశ్వర్ సార్, వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానుతుల్లా, సునీల్ పాలడుగు శేఖర్, లైన్మెన్ బాలరాజ్ సాయి ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తా తప్పనిసరిగా రావాలి

జెజి, కలెక్టర్ ను కోరిన లబ్ధిదారుడు

లబ్ధిదారులు అందరూ కమిటీ వేసుకుని నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని ఉమ్మడిగా కొనుగోలు చేస్తే ఆర్థిక భారం తగ్గుతుంది

మహిళ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరితగతిన మొదలు పెట్టాలి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేనా, న్యూస్ ఏప్రిల్ 28 :** తన ఇల్లు నిర్మాణం పూర్తి కాగానే ఎమ్మెల్యేను ,మిమ్మల్ని గృహప్రవేశానికి పిలుస్తా, తప్పకుండా రావాలి అని, లబ్ధి దారుడు రాములు కలెక్టర్ కోరారు. ఆదివారం కలెక్టర్ హనుమంతరావు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రగతిని స్వయంగా పరిశీలించేందుకు, పోచంపల్లి మండలంలోని వంక మామిడి గ్రామాన్ని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా నిర్మించుకోవాలి అని సందర్భంగా కలెక్టర్ సూచించారు.వారం రోజుల్లో 40 ఇండ్లు బిస్మెట్ వరకు పూర్త అవుతున్నందున కలెక్టర్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధి దారుడు రాములు స్పందిస్తూ తనకు బేస్మెంట్ కట్ట గానే లక్ష రూపాయలు తన ఖాతాలో జమ చేసినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఇల్లు మొదలు పెట్టని 27 మంది లబ్ధిదారుల తో మాట్లాడుతూ...లబ్ధి దారు లందరూ కమిటీ వేసుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే సామాగ్రిని ఉమ్మడిగా కొనుగోలు చేస్తే ఆర్థిక భారం తగ్గుతుందని కలెక్టర్ సూచించారు అదేవిధంగా మహిళలు తమ సంఘాల ద్వారా బ్యాంకు రుణాలు పొంది త్వరితగతిన మొదలు పెట్టాలని మహిళలకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి తహసిల్దార్ ఎంపీడీవో తదితర అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీ,ఆర్,ఎస్ సిల్వర్ రజతోత్సవ సభ కు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్..





**తెలంగాణ సేన న్యూస్ అందోల్ :** నియోజకవర్గం సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం ఏప్రిల్ 27 : వరంగల్ జిల్లా కేంద్రంలో ఏలకుర్తి రోడ్డు వద్ద బి ఆర్ ఎస్ పార్టీ 25 ఏళ్ల గులాబీ పండుగ కు నేడు నిర్వహించే తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సభకు ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శాంతి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల, మండలాల నుంచి బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు. వట్ పల్లి మండల కేంద్రం లో చత్రపతి శివాజీ స్టాచ్ వద్ద బీ,ఆర్,ఎస్ పార్టీ వైస్ ఎంపీపీ బసవరాజ్ పటేల్ గులాబీ జెండా ఎగురవేసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో సీఎం సభకు జై తెలంగాణ....జై కేసీఆర్..... జై క్రాంత్ అన్న అంటూ నీ నాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బసవరాజ్ పటేల్ మార్కెట్ వరం చైర్మన్ విరరెడ్డి రైతు అధ్యక్షుడు అశోక్ గౌడ్ సుభాష్ పటేల్ మండల్ కోశాధికారి ,గ్రమ సర్పంచ్ బుద్ధి రెడ్డి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**తెలంగాణ సేన న్యూస్ :** అమావాస్య అన్నప్రసాద వాసవి సేవాసమితి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద కీర్తిశేషులు దుబకుంట నాగభూషణం గోదావరి దంపతుల జ్ఞాపకార్థం. వారి కుమారులు రుక్మయ్య, లచ్చుల్ వారి కుటుంబ సభ్యుల సౌజన్యంతో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిం చారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం మహాదానమని అమావాస్య రోజున అన్నదానం నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో అయిత సత్యనారాయణ,ఉప్పల ప్రవీణ్, దొంతుల సత్యనారాయణ,రుక్మయ్య, లచ్చులు, దొంతుల సత్యనారాయణ, నాగేంద్రం,సంతోష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ జండా ఆవిష్కరించి తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్



**తెలంగాణ సేన న్యూస్ :** బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు బయలుదేరుతున్న సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించిన తాజా మాజీ కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు చలో వరంగల్ కు పెద్ద బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎత్తున తరలి వెళ్లడం జరుగుతుందని, కెసిఆర్ మాటలు వినడానికి ఎంతో మంది ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**శాలిగౌరారం ఏప్రిల్ 27.తెలంగాణ సేన :** శాలిగౌరారం మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి హైస్కూల్ లో 2003-04 సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 21 సంవత్సరాల కలుసు కొని ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఆదివారం శాలిగౌరారం లోని జిబిఎం ఫంక్షన్ హాల్లో ఎంతో ఉత్సాహంగా గురువులను ఆహ్వానించి అపూర్వంగా ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.వివిధ ప్రాంతాల్లో స్థిరపడి చాలా రోజుల తరువాత వారు కలుసుకోవడం తో వారి ఆనందానికి అవధులు లేవు.. ఒకరనినొకరు ఆప్యాయతగా పలకరించుకొని చిన్న నాటి మనోభావాలను,జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆత్మీయ సమ్మేళన సమావేశం గురువులను ఘనంగా శాలువాల తో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమం లో హెచ్ ఎం బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు కొయ్యడ శివశంకర్, పడాల అంతయ్య, కొడవటికంటి సుబ్రమణ్య శర్మ, మద్ది శశిధర్ రెడ్డి,చెవుగోని సత్యనారాయణ,యేశబోయిన అంజయ్య,వేముల సోమయ్య,ఖాజా మోహినుద్దీన్, మర్రి వెంకన్న, మద్ది అరుణ పూర్వ విద్యార్థులు కల్లూరి మల్లేష్, చెవుగాని సుధాకర్, కందుకూరి రాజేంద్రప్రసాద్,యంపల్ల ప్రవీణ్ రెడ్డి, కాగితాల నాగరాజు,నీలగిరి వెంకన్న, పడాల శ్రీనివాస్, ప్రమోదిని, స్వాతి,పాల్గొన్నారు.

## పౌరసమాజ ఒత్తిడితో ముందడుగు



**తెలంగాణ సేన న్యూస్ :** దండకారణ్యంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని, ఆదివాసులపై జరుగుతున్న దాడిని నిలిపివేయాలని, అపార ఖనిజ సంపదను కాపాడాలని అందుకోసం సీజ్ ఫైర్ పాటించి మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని చైతన్యవంతమైన తెలంగాణ పౌర సమాజం నుండి వచ్చిన ఒత్తిడి ఒక అడుగు ముందుకు పడేలా చేసింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రితో పీస్ కమిటీ అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్, సీనియర్ పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హర గోపాల్ జరిపిన చర్చలలో నక్సలిజాన్ని సామాజిక కోణంలో మాత్రమే చూస్తుంది తప్ప, శాంతిభద్రతల అంశంగా పరిగణించదని రేవంత్ రెడ్డి అన్నారు. కాల్పుల విరమణ పై కేంద్రాన్ని ఒప్పించాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపేలా చొరవ చూపాలని చేసిన విజ్ఞప్తిని మంత్రివర్గంతో, సీనియర్ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పడం శుభ పరిణామం.చత్తీస్ఘడ్ లో యువకులను ఊచకోత కోస్తున్నారని, ఆపరేషన్ కాగార్ ను వెంటనే ఆపేసి మావోయిస్టులతో చర్చలు జరపండని బి. ఆర్. ఎస్. అధినేత కేసిఆర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరుగుతున్న పార్టీ రజతోత్సవ సభ వేదికగా మావోయిస్టుల మీద జరుపుతున్న మారణ హననం జరగకుండా సంఘీభావం ప్రకటించి, ప్రజామోదంతో కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం రాస్తానని తెలిపారు. ఇది మరో ఆనందదాయక విషయం. హెచ్ సి యు భూముల అమ్మకం సరికాదని తెలిపారు.తెలంగాణ పీస్ కమిటీ చూపిన చొరవ, దేశవ్యాప్తంగా మేధావులు చేసిన విజ్ఞప్తి, సభ నిర్వహించడం ద్వారా భారత్ బచావో కమిటీ కూడగట్టిన దేశవ్యాప్త మద్దతు, తెలంగాణ లోని పలు జిల్లాలలో కాగార్ ను ఆపివేయాలని చేసిన నిరసన ప్రదర్శనలు, ప్రెస్ మీట్ లు సత్ఫలితాలను ఇచ్చాయి.రమణా చారి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332